



నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 24 మే 2025 పేజీలు 8





యోగాతో ఆరోగ్య

# మహాభాగ్యం

రెండు కోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంగా యోగాంధ్ర

జూన్ 21 వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు

వివరాలు 2లో

తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేలా

# టీడీపీ నిర్మాణం

తెలుగు వారి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు

గ్రామ స్థాయి కమిటీల నిర్మాణమే తెలుగుదేశం పార్టీ బలం

విద్య, ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా కృష్ణా జిల్లాను మారుద్దాం

మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర

6లో



## యోగాంధ్రలో జిల్లాను నెం.1గా నిలుపుదాం

వ్యక్తిగత, గ్రూపు విభాగాల్లో యోగాపై పోటీల నిర్వహణ

పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు

మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో

యాదవ సామాజిక వర్గానికి

## కృష్ణాజిల్లా టీడీపీ పగ్గాలు..?



అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న మచిలీపట్నంకు చెందిన పల్లపాటి సుబ్రహ్మణ్యం యాదవ్

పల్లపాటి సుబ్రహ్మణ్యం మచిలీపట్నంకు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు

ఆది నుండి పార్టీలో విశేష సేవలు అందిస్తున్న పల్లపాటి

మంత్రి కొల్లు రవీంద్రకు అత్యంత సన్నిహితుల్లో ప్రముఖుడిగా ఉన్న పల్లపాటి

8

## డిసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో జరగాలి

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర



వివరాలు 8లో...

## ఉచిత వేసవి శిబిరంతో చిన్నారుల్లో మేధో వికాసం

ఫన్ అండ్ లెర్న్ కార్యక్రమాలతో సృజనాత్మక నైపుణ్యాలు

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ 4



దేశీయ జల మార్గాలు..

## జల రవాణాకు అనుకూలం



- జల రవాణా రోడ్డు, రైల్ రవాణా కంటే ఖర్చు తక్కువ
- పోర్టుల అనుసంధానంతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- దేశ ఆర్థిక వ్యవస్థలో జల రవాణా కీలక పాత్ర వహిస్తుంది
- ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్. జెడ్. శివప్రసాద్

వివరాలు 6 లో





# యోగాతో ఆరోగ్య మహాభాగ్యం

**రెండు కోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంగా యోగాంధ్ర**

**జూన్ 21 వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 23, మేజర్ న్యూస్:** మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదని.. అందుకే ప్రతిఒక్కరూ యోగాసనాలను అభ్యసిస్తూ ఆరోగ్య మహాభాగ్యాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు సత్యనారాయణపురం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు యోగా విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ, ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగా నేర్పేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా: ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు**

ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి దార్శనికతకు రూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తోందని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన కుటుంబాలు, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం ఆరోగ్యంగా, సుసంపన్నంగా ఉంటుందని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఓ మంచి ఆలోచనతో అమలుచేస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి.. మరో పదిమంది ఆచరించేలా చేయాలన్నారు. గౌరవ ప్రధాని చొరవ కారణంగా ఈరోజు మన చారిత్రక సంపద అయిన యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని.. దాదాపు 70 శాతం దేశాలు యోగాను అచరిస్తున్నాయని శాసనసభ్యులు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎన్‌ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్ పాల్గొన్నారు.

# యోగాంధ్రలో జిల్లాను నెం.1గా నిలుపుదాం



**జిల్లాలో 10-15 లక్షల మందికి యోగా నేర్పే లక్ష్యంతో కార్యక్రమాలు**

**దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకుంటాం**

**గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో రోజూ ప్రత్యేక కార్యక్రమాలు**

**45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో థీమ్ ఆధారిత యోగాభ్యసన**

**వ్యక్తిగత, గ్రూపు విభాగాల్లో యోగాపై పోటీల నిర్వహణ**

**పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటులి**

**మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 23, మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్సవాలను ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. మీడియాతో పాటు ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను యోగాంధ్రలో నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.
కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ఏడు ట్రైనర్లు అందుబాటులో ఉంటారని.. ఒక్కో ట్రైనర్ ఒక సెషన్‌కు 50 మందితో యోగాభ్యసనం చేయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతిఒక్కరం కృషిచేద్దామన్నారు. గౌరవ ప్రధాని చొరవతో యోగా విశ్వవ్యాప్తమైందని, ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయని.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు**

మన భారతీయ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లాలోనూ నెల రోజుల పాటు థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 24న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కార్యక్రమం ప్రారంభమై మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హోంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మే 28న ఆటో, లారీ డ్రైవర్లు, మే 29న క్రీడాకారులు, మే 30న కళాకారులు, మే 31న రైతులు, జూన్ 1న విద్యార్థులు, జూన్ 2న పారిశుద్ధ్య కార్మికులు, జూన్ 3న కార్మికులు, జూన్ 4న మాజీ సైనికులు, జూన్ 5న విభిన్న ప్రతిభావంతులు, జూన్ 6న లాయర్లు, జూన్ 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు, జూన్ 8న నర్సింగ్ సిబ్బంది, జూన్ 9న ఉపాధ్యాయులు, జూన్ 10న ఉపాధిహామీ శ్రామికులు, జూన్ 11న అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, జూన్ 12న వైద్యులు, జూన్ 13న మహిళా పారిశ్రామికవేత్తలు, జూన్ 14న ఆటో టెక్నీషియన్లు, జూన్ 15న మత్స్యకారులు, జూన్ 16న కాలేజీ విద్యార్థులు, జూన్ 17న సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు, జూన్ 18న దేవాలయ ఉద్యోగులు, జూన్ 19న ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, జూన్ 20న సెలబ్రిటీలతో థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డుతో పాటు గ్రామ, మండల, డివిజన్, మునిసిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గాంధీ హిల్, భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను జీవితాంతం తమ జీవనశైలిలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.

**ప్రత్యేక పోటీల నిర్వహణ**

యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ/వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్, మండల స్థాయిలో యునిటీ త్రో యోగా, జిల్లాస్థాయిలో యోగా అండ్ యూత్ ఇతివృత్తాలతో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు అవార్డుల బహూకరణ ఉంటుందన్నారు. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన (స్టాటిక్, డైనమిక్), సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్ అంశాల్లోనూ గ్రూప్ కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు ఉంటాయన్నారు. ఆర్టిస్టిక్ యోగాలో యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే ఉంటాయన్నారు. అదేవిధంగా యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ రూపకల్పనతో పాటు యోగాపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ అంశాల్లోనూ పోటీలు నిర్వహించనున్నామని.. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఆయుష్ వైద్యాధికారులు డా. వి.రాణి, డా. వై.రత్న ప్రియదర్శిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, యోగా ట్రైనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

**పామర్రు మే 23 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులోని శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు భక్తుల కోలాహలం నడుమ అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం మహా సుదర్శన హోమం, ఫలాదివాసం, ఆలయ శిఖర ప్రతిష్ట, శ్రీ మహాగణపతి, శ్రీ కుమారస్వామి, అయ్యప్ప స్వామిల విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిష్టల అనంతరం స్వామివార్ల ను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఉదయభాను ప్రారంభించారు.




# బిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను ప్రారంభించిన జోయాలుక్కాస్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశం- వరల్డ్స్ ఫేవరెట్ జ్యువలర్ జోయాలుక్కాస్, విజయవాడలో నవీకరించబడిన షోరూంలో అధికారికంగా తమ బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షోను ప్రారంభించింది- నగర జ్యువలరీ దృశ్యం అద్భుతంగా మళ్లీ వచ్చిందని ఇది సూచిస్తోంది. గొప్ప పునః ప్రారంభోత్సవం సంబరంలో భాగంగా ప్రారంభించబడిన ఈ షో పోషకులకు ప్రీమియం డైమండ్ జ్యువలరీలో కట్, అన్ కట్ డైమండ్, అరుదైన, ప్రత్యేకమైన కలక్షన్స్ యొక్క అద్భుతమైన శ్రేణిని అందిస్తోంది. సొగసుదనం, వ్యక్తిగతత్వం సంబరం చేయడానికి రూపొందించబడిన బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో శాశ్వతమైన సౌందర్యానికి, ఆధునికమైన కళాపనితనానికి ఒక నివాళి. సంబరంలో భాగంగా, జోయాలుక్కాస్ రూ. 1 లక్ష లేదా ఎక్కువ విలువైన డైమండ్ జ్యువలరీ ప్రతి కొనుగోలు పై షాపర్స్‌కు ప్రతి కొనుగోలు పై తప్పనిసరిగా బహుమతితో పాటు 1 గ్రా గోల్డ్ కాయిన్ అందిస్తోంది. ప్రతి కొనుగోలుకు మరింత మెరుపును చేర్చడానికి, జ్యువలరీ ప్రేమికుల కోసం షోరూం మళ్లీ ఏర్పాటైందని జ్ఞాపకానికి గుర్తుగా ఈ పరిమిత సమయం ఆఫర్లు రూపొందించబడ్డాయి. జాయ్ అలుక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, ఇలా అన్నారు:" ద బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో అనేది విజయవాడలో మా విలువైన పోషకులకు మాదైన శైలిలో తెలియచేసే కృతజ్ఞతలు. మా శ్రేష్టత వారసత్వాన్ని ప్రదర్శించే ప్రత్యేకమైన డిజైన్లు, ఆలోచనాత్మకమైన ఆఫర్లతో మేము ప్రత్యేకమైన అనుభవాన్ని రూపొందించాము. మాతో కలిసి సంబరం చేయడానికి ప్రతి ఒక్కర్ని మేము ఆహ్వానిస్తున్నాం, అన్వేషించవలసిందిగా కోరుతున్నాం." షో ప్రాధాన్యతను సంతరించుకున్న నేపథ్యంలో, విజయవాడలో కొత్తగా రూపొందించబడిన షోరూం మూడు అందంగా రూపొందించబడిన అంతస్థులలో సొగసైన, విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది, ఇక్కడ కావలసినంత పార్కింగ్ స్థలం, విశాలమైన ఇంటీరియర్లు, ప్రపంచ స్థాయికి చెందిన సేవలు అందుబాటులో ఉన్నాయి. ద బ్రిలియెన్స్ డైమండ్ జ్యువలరీ షో ఇప్పుడు విజయవాడలోని జోయాలుక్కాస్‌లో సందర్శకులు అందరికీ అందుబాటులో ఉంది. రండి, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా బ్రిలియెన్స్‌ను కనుగొనండి.

## నేడే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నేడే అనగా శనివారం ఉదయం 9:30 నుండి స్థానిక పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో నార్త్ తాసిల్దార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిందని రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ భవిరి శంకర్నాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని కోరుతున్నామన్నారు.

## సహాయ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్

### మట్టి ఖర్చుల నిమిత్తం 5000రూపాయిలు సహాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెడన 15 వార్డ్ కు చెందిన సంగని స్వామి అనే వ్యక్తి శుక్రవారం ఉదయం గుండెపోటుతో చనిపోవడం జరిగింది.కీర్తిశేషులు సంగని స్వామి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో వారి కుటుంబ సభ్యుల దగ్గర అంత్యక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేక సహాయ ఫౌండేషన్ ను సహాయం అడిగారు.కావున పేద కుటుంబానికి తమవంతు సహాయంగా 5000రూపాయిలు సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా,రౌతుల ప్రసాద్,ఖుర్షీద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## "వరాల బేరం" కథల సంపుటి ఆవిష్కరణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** స్థానిక మహతి లలిత కళా వేదికలో శుక్రవార కళ్ళేపల్లి తిరుమలరావు రచించిన 'వరాల బేరం' పిల్లల కథల సంపుటి ఆవిష్కరించారు. సభాధ్యక్షులు శ్రభవిష్య మాట్లాడుతూ ఇలాంటి మరిన్ని మంచి పుస్తకాలు రావాలన్నారు. ముఖ్య అతిథి పుస్తక ఆవిష్కర్త గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని పెంచడానికి ఇటువంటి పుస్తకాలు దోహదపడతాయని పేర్కొన్నారు.గౌరవ అతిథి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ బాల సాహిత్య అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. మరో గౌరవ అతిథి టి. పెద్దిరాజు మాట్లాడుతూ ఇటువంటి నీతి కథలు పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. అప్పినేడి పోతురాజు వరాల బేరం పుస్తకాన్ని సమీక్షించారు.రచయిత కళ్ళేపల్లి తిరుమలరావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని తిరిగి పెంపొందించేందుకు బాల్యం నుండే శ్రవణ,భాషణ,పఠన లేఖన నైపుణ్యాలు పెంపొందించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బాల సాహిత్యం పిల్లలకు పాశుపతాస్త్రం అని పేర్కొన్నారు.విశ్రాంత బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి ఆలపించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండతో కార్యక్రమం ప్రారంభమైంది.

## జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల నుండి ప్రతికూల స్పందన వస్తుంది






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల నుండి ప్రతికూల స్పందన వస్తుందని, పనితీరు మెరుగుపరచుకొని వారితో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పింఛను పంపిణీ అధికారులను హెచ్చరించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్ తో కలిసి పింఛను పంపిణీ అధికారులతో కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతినెల అధికారులు ఐ వి ఆర్ ఎస్, 1100 కాల్ సెంటర్ ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాన్ని తీసుకుంటున్నారన్నారు. ప్రతి గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో కనీసం 5 మంది లబ్ధిదారుల స్పందనను తెలుసుకుంటున్నారన్నారు. జిల్లాలో గత మూడు నెలలుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై పింఛన్దారులలో ప్రతికూల స్పందన వస్తోందన్నారు. అందుకు గల కారణాలు సకాలంలో పింఛను ఇస్తున్నామా లేదా నగదు మొత్తం కచ్చితంగా ఇస్తున్నామా లేదా సమయానికి ఇవ్వలేకపోతే వారికి నచ్చజెప్పి. మర్యాదపూర్వకంగా మాట్లాడుతున్నారా లేదా ప్రతి ఒక్కరూ విశ్లేషించుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ విషయమై చాలా తీవ్రంగా పరిగణిస్తూ లబ్ధిదారుల నుండి ప్రతికూల ప్రభావం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.ఇకనైనా ప్రతికూల స్పందనలు పునరావృతం కాకుండా ఇదే మొదటి, చివరి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమం నుండి పనితీరు మెరుగుపరచుకొని సజావుగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో పింఛన్ల ఏపీఓ సతీష్, పలువురు పింఛన్ పంపిణీ అధికారులుగా ఉన్న గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



## 3వ ఏషియన్ ఎరోబిక్స్, హిప్ హాప్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన విపిఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**విజయవాడ మేజర్ న్యూస్ :** దుబాయ్ లో మే 29 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగబోయే మూడవ ఏషియన్ ఎరోబిక్స్, హిప్ హాప్ -2025 పోటీలకు మొఘల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఇండియన్ స్పోర్ట్స్ ఎరోబిక్, ఫిట్నెస్ ఫెడరేషన్ తెలిపింది. పోటీఅండర్ 18 విభాగానికి కె. శ్రీ సరయు, మాస్టర్ ఎమ్. హిమేష్, వి.మౌనిక ఎంపికయ్యారు. పోటీలలో పాల్గొనేందుకు వీరికి సిద్ధార్థ అకాడమీ ఆర్థిక సహాయమందించింది. పోటీలకు హాజరు కావడానికి బయలుదేరుతున్న విద్యార్థులకు సిద్ధార్థ అకాడమీ సెక్రటరీ లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ చనుమోలు కృష్ణారావు, కోశాధికారి సురెడ్డి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య ఏరోబిక్ కోచ్ రామ్మోహన్ అభినందనలు తెలిపారు.

## కియా కారెన్స్ క్లావిస్ ఫ్యామిలీ వెహికల్ విడుదల



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ మాస్ ప్రీమియం వాహన తయారీ సంస్థ కియా ఇండియా ఈ రోజు తన బిగ్, బోల్డ్ ఫ్యామిలీ వెహికల్, కొత్త కియా కారెన్స్ క్లావిస్‌ను భారతీయ వినియోగదారుల కోసం రూ. 11.49 లక్షల రూపాయల నుండి ప్రారంభ ధరతో ప్రారంభించింది. ఆధునిక, పెద్ద కుటుంబాల కోసం రూపొందించిన ఈ ప్రీమియం వినోదాత్మక వాహనం ఎంపీ వి లు, ఎస్ యు వి ల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. దాని బోల్డ్ బాహ్య, విశాలమైన లోపలి, అధునాతన లక్షణాలతో, కారెన్స్ క్లావిస్ సౌకర్యం, బహుముఖ ప్రజ్ఞ, శైలిని కోరుకునే కొత్త తరం కుటుంబాలకు సేవలు అందిస్తుంది. అందరి దృష్టిని ఆకర్షించే శైలి కియా యొక్క ఎక్స్టీరియర్ డిజైన్ 'ఒపోజిట్స్ యునైటెడ్' ఆధారంగా రూపొందించబడిన కరేన్స్ క్లావిస్, భవిష్యత్ దృక్పథంతో కూడిన ఆధునికతను బలమైన వీజువల్ ఉనికితో సమన్వయం చేస్తుంది. కియా డిజిటల్ టైగర్ ఫేస్, పగటి పూట వెలిగే ఎల్ఈడీ డి ఆర్ ఎల్ ఎస్ తో కూడిన ఐస్ క్యూబ్ ఎం ఎఫ్ ఆర్ ఎల్ ఈ డి హెడ్‌ల్యాంప్‌లు, స్టార్‌మ్యాప్ ఎల్ఈడి కనెక్టెడ్ టెయిల్‌ల్యాంప్లు వాహనానికి ప్రత్యేకతను అందించడంతోపాటు రోడ్డుపై దృష్టిని ఆకర్షించేలా చేస్తాయి. వాహనానికి మరింత ఆకర్షణీయతను జోడిస్తూ, 17 అంగుళాల క్రిస్టల్-కట్ డ్యూయల్-టోన్ అల్లాయ్ వీల్స్, సాటిన్ క్రోమ్ స్కిడ్ ప్లేట్లు, మెటల్ పేయింట్ సైడ్ డోర్ గార్నిష్ ఇన్సర్ట్లు, కొత్త ఐవరీ సిల్వర్ గ్లోస్ బాడీ కలర్ వాహనానికి ప్రీమియం, డైనమిక్ లుక్‌ను అందిస్తాయి.

## పమిడిముక్కల ఎండీఓగా "వీర్ల" బాధ్యతల స్వీకరణ



**పమిడిముక్కల మే 23 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వీర్ల సీతారామరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం ఈఓఆర్డి గా విధులు నిర్వహిస్తున్న సీతారామరాజు పదోన్నతిపై పమిడిముక్కల ఎండిఓ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇంచార్జ్ ఎండిఓ గా ఉన్న వెంకటేశ్వరరావు నుండి బాధ్యతలు తీసుకున్నారు. నూతన ఎండిఓగా బాధ్యతలు చేపట్టిన సీతారామరాజు కు కార్యాలయ సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.





# ఉచిత వేసవి శిబిరంతో చిన్నారుల్లో మేధో వికాసం

**ఫన్ అండ్ లెర్న్ కార్యక్రమాలతో సృజనాత్మక నైపుణ్యాలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 23, మేజర్ న్యూస్:** వేసవి సెలవులను



సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల ప్రతిభను వెలికితీసేలా పేరాల అంకినీడు స్మృత్యర్థం లయన్స్ క్లబ్.. ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని.. ఇలాంటి శిబిరాలు చిన్నారుల్లో మేధో వికాసానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం విజయవాడ న్యూ ఆర్‌టీసీ కాలనీ, మథర్ థెరిసా మునిసిపల్ పార్కులో చిన్నారులకు ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరాన్ని ఏప్రిల్ 29న ప్రారంభించి.. శుక్రవారం వరకు మొత్తం 25 రోజుల పాటు నిర్వహించినట్లు నిర్వాహకులు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ క్రీడలతో పాటు క్విజ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, క్రాఫ్ట్ తదితర అంశాల్లో చిన్నారులు పాల్గొన్నట్లు తెలిపారు. సామాజిక నైపుణ్యాలను అలవరిచేలా గ్రూప్ టాస్క్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వేసవి శిబిరంలో చిన్నారుల శారీరక వికాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను ఏర్పాటుచేశారని.. భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇలాంటి శిబిరాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన బృందానికి కలెక్టర్



లక్ష్మీశ అభినందనలు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభకనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉచిత వేసవి శిబిరం నిర్వాహకులు సీఎంవో అధికారి డి.శ్రీనివాసన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్టుమెంటు జాయింట్ ఐజీ టి.సరోజ, వాలంటీర్లు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**కోడూరు మేజర్ న్యూస్:** లింగారెడ్డి పాలెం గ్రామంలో జరిగిన చిట్టిప్రోలు శ్రీనివాసరావు(లేటు) పార్వతి దంపతులు కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకలో అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు పాల్గొని నూతన వధూవరులు చిట్టిప్రోలు విజయ్ కుమార్ లహేరి(మున్ని) దంపతులను ఆశీర్వదించి శుభాశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జెడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, స్థానిక వైసీపీ నాయకులు, బడే సూర్యనారాయణ, మాలే నరేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ పంపిణీ నిలుపుదల అన్యాయం

**వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చెన్ను రంగారావు**



**చల్లపల్లి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ప్రక్రియను నిలుపుదల చేయటం అన్యాయమని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చెన్ను రంగారావు శుక్రవారం చల్లపల్లిలో ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలు ఎండియూ వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయటంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆలోచనకు ప్రజలు మద్దతు పలికారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 రేషన్ డెలివరీ వాహనాలను నిలిపివేయటం దారుణమన్నారు. ఎండియూ ఆపరేటర్లు ఈ విషయాన్ని వ్యతిరేకించినా ప్రభుత్వం జాలిచూపలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద ఎండియు ఆపరేటర్లను రోడ్డున పడవేయటం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఎండియూ ఆపరేటర్లతోనే ఇంటింటికి రేషన్ డెలివరీని కొనసాగించాలని కోరారు.

# ఉదయభానుకు ఘన స్వాగతం పలికిన ముద్దినేని

**పామర్రు మే 23 మేజర్ న్యూస్:** పామర్రు జరిగిన అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కు పామర్రు టౌన్ నాలుగు రోడ్ల కూడలిలో రాష్ట్ర కాపునాడు కార్యదర్శి ముద్దినేని దుర్గా నాయుడు ఘన స్వాగతం పలికారు. సామినేని ఉదయభానుకు ముద్దినేని దుర్గా నాయుడు ఆధ్వర్యంలో ఆయన కుమారులు చిరుశ్రీ, భాను, జనసేన మండల అధ్యక్షుడు గుంప గంగాధర్, నూకల కొండ, కప్పిరి



ప్రసాద్, మట్ట అనిల్ పసుపులేటి రవి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి గణేష్, గుంటూరు దినకర్, వెనిగల వెంకటేశ్వరరావు, యార్లగడ్డ రాంబాబు, ఆల శివ, సోకుల శివప్రసాద్, ఆరేపల్లి మహేష్, సనాల భాను, గాజుల సురేష్, మల్ల రాంబాబు పాల్గొన్నారు.

# టీడీపీ కంచికచర్ల మండల అధ్యక్షుడిగా కోగంటి ఏకగ్రీవం





**కంచికచర్ల మే 23 మేజర్ న్యూస్ :** కార్యకర్తలకు ఎలాంటి కష్టం రాకుండా అడ్డంగా నిలబడి ఆదుకునే నిజమైన నాయకుడు కోగంటి బాబు అని పలువురు తెలుగుదేశం నాయకులు కొనియాడారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ మండల అధ్యక్ష ఎన్నిక జరిగింది. మండల,గ్రామ నాయకులు కోగంటి బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ,మండల అధ్య క్షులు కార్యకర్తలలో నమ్మకం, ధైర్యం, భరోసా కల్పించాలన్నారు. గ్రామాల్లోని కార్య కర్తలకు ఇబ్బందులు ఎదురైతే గ్రామ నాయకులు,మండల అధ్యక్షుడు స్పందించి నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి నాయకులకు తెలియ పరచాలన్నారు. వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కోగంటి బాబు కృషి ఎనలేనిది అని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల, గ్రామ నాయకులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో నందిగామ నియోజ కవర్గ పరిశీలకు లు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పుల్లగూర ప్రభాకర్ రావు, గుత్తా రత్నం,పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, తాడవనేని లక్ష్మణరావు,షేక్ అలీ భాష, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎన్ అరుణ, దేశం పార్టీ బీసీ నాయకులు అల్లడి కోటేశ్వరరావు తదితర మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ విత్తనాలు, పరికరాలపై రాజకీయ జోక్యం తగదు



పమిడిముక్కల మే 23 మేజర్ న్యూస్ : ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ విత్తనాలు, పరికరాలు పంపిణీ రాజకీయ నాయకుల జోక్యం తగదని, రైతులందరికీ వాటిని అందించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహేష్ కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు గురువిందపల్లి వంశీ పేర్కొన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ మండలంలోని పలు సచివాలయాలకు జీలుగ, పిల్లిమిసర, జొన్న విత్తనాలు, అలాగే వ్యవసాయ పరికరాలు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకుంటారని, అలాగే సచివాలయానికి వచ్చిన జీలుగ విత్తనాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ సహాయకుని వద్దకు వెళ్లగా ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు చెప్పిన వారికి ఇస్తామని వారిని కలవాలని చెప్పడం విచారకర మన్నారు. కూటమి నాయకులు ఇప్పటికే తమకు జాబితా ఇచ్చారని వాటి ప్రకారమే తాము పంపిణీ చేస్తామని, మీకు అవసరమైతే ఆ నాయకులతో ఫోన్ చేయించాలని వ్యవసాయ శాఖ సహాయకులు సమాధానం ఇస్తున్నారని వారు తెలిపారు. ప్రజల సొమ్ముతో ఏర్పడిన ప్రభుత్వం అవకాశం ప్రజలందరికీ అవకాశం కల్పించాలని, అంతేకానీ పార్టీ పరంగా చేయడం పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాలు ఏవైనా ప్రజలందరికీ సమాన న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో కూటమి నాయకులకి ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలంటూ అధికారులకు వచ్చిన ప్రభుత్వం గత సంవత్సరం రైతులకు రైతు భరోసా చెల్లించకుండా పంగనామాలు పెట్టిందని ఎద్దేవా చేశారు. ఈ సంవత్సరమైనా రైతు భరోసాను సొంత భూమి కలిగిన రైతులకే కాక కౌలు రైతులకు కూడా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చి గత సంవత్సరం ఒక సిలిండర్ తోనే సరిపెట్టారని, ప్రజలను మాయ చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమను ఎన్నుకున్న ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా అందే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పుణ్య శ్లోక అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలు



వత్సవాయి: మే 23 మేజర్ న్యూస్: పుణ్య శ్లోక అహల్యాబాయి హోల్కర్ అత్యుత్తమ పరిపాలన దూరదృష్టి గల పరిపాలన చేసిన నాయకురాలు అని బీజేపీ రాష్ట్ర స్పోక్ పర్సన్ జాగర్లమూడి గాయత్రి అన్నారు. మండలంలోని గోపినేనిపాలెం గ్రామము లోని రామాలయం లో అహల్యాబాయి హోల్కర్ 300 సంవత్సరాలు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.అంతరం జరిగిన సమావేశానికి శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె రాజ్య పరిపాలన సమయంలో మహిళలకు విద్యా హక్కు, వరకట్న వ్యతిరేక చట్టం, పిల్లలను దత్త తీసుకోవడానికి స్వేచ్ఛ, మహిళా సైనిక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర స్పోక్ పర్సన్ జాగర్లమూడి గాయత్రి మాట్లాడుతూ పరిపాలన, మహిళా సాధికారత, సామాజిక న్యాయం జాతి నిర్మాణానికి వారి జీవితం ఆదర్శంగా నిలిచింది. మతం,జాతి లింగ బేధాలు కన్నా న్యాయం, సేవ, సంక్షేమాలను ఉన్నతంగా నిలబెట్టారు. భారతదేశ యొక్క సాంస్కృతిక చైతన్యం, ఆధ్యాత్మికత పరంపరను పునర్జీవింపజేయడములో కృషి చేసింది అన్నారు. ఈ కార్యక్రమం తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, జిల్లా నాయకులు కల్లూరి శ్రీవాణి, మన్నే శ్రీనివాసరావు, నియోజకవర్గం నాయకులు కాకాని వెంకటేశ్వర రావు, కామినేని కిషోర్, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి కాకాని అయోధ్య, మోచర్ల శ్రీనివాస్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నమూనా టెస్టు సద్వినియోగం చేసుకోండి

విజయవాడ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాలలో డీఎస్సీ 2025 ఉపాధ్యాయ అభ్యర్థులకు పి ఆర్ టి యు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 న నిర్వహించే మాక్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి రాజశేఖర్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని అభ్యర్థులకు బందరు రోడ్ లో ప్రతిభ కోచింగ్ సెంటర్ సహకారంతో పరీక్షను నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా అభ్యర్థులు నమోదు చేసుకోవాలన్నారు. మాక్ టెస్ట్ కు సంబంధించిన కరపత్రాలను రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ రమేష్ బాబుతో కలసి ఆవిష్కరించారు. టెస్ట్ కు సంబంధించి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలన్నారు. 94409 24009, 7989824415, 8897928566 ప్రతిభ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యోగాంధ్రని పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ బృందాలను ఏర్పాటు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లాలో యోగాంధ్ర – 2025 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ బృందాలను ఏర్పాటు చేస్తూ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సంవత్సరపు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగా. అనే థీమ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభు త్వం మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా మాసం నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో జిల్లాలో యోగాంధ్ర ప్రచారం–2025 కింద వివిధ కార్య క్రమాలు, పోటీలను సముచిత రీతిలో నిర్వహించడానికి ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాస్థాయి యోగా శిక్షకులు, మండలాల వారీగా మాస్టర్ ట్రైనీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.యోగ సాధనపై అవగాహన కనీసం రెండు కోట్ల మందిని చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందని, ఈ మేరకు జిల్లాలోని అన్ని స్థాయిలలో యోగా సాధన శిబిరాలు నిర్వహించాల న్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా జిల్లా ఎస్పీ, నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కన్వీనర్ గా, ఇతర అధికారులు కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 24 మంది కమిటీలో ఉంటారన్నారు. ఈ కమిటీ జిల్లా స్థాయిలో యోగాంధ్ర 2025 కింద యోగాను నిర్వహించడం, జిల్లాలోని అన్ని స్థాయిలలో చేపట్టిన వివిధ కార్యకలాపాలను పర్యవేక్షించడం, గరిష్ట సంఖ్యలో ప్రజలు నమోదు చేసుకుని శిక్షణ పొందుతున్నారని నిర్ధారించుకోవడం జిల్లా స్థాయి నిర్వాహక కమిటీ మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. మండల స్థాయి కమిటీలో పట్టణంలో మున్సిపల్ కమిషనర్, గ్రామీణ ప్రాంతంలో ఎంపీడీవో చైర్మన్ గా, ఎంఈఓ కన్వీనర్ గా, ఇతర అధికారులు కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 9 మంది ఉంటారన్నారు.గ్రామ స్థాయి కమిటీలో గ్రామం లో పంచాయతీ కార్యదర్శి, వార్డులో అడ్మిన్ సెక్రటరీ చైర్మన్ గా, వీఆర్వో, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు,అంగన్వాడీ కార్యకర్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల గ్రామ సహాయకులు, ఏఎన్ఎంలు తదితరులు కన్వీనర్, కో కన్వీనర్, సభ్యులుగా మొత్తం 8 కమిటీలో ఉంటారని అందులో పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో షెడ్యూల్ ప్రకారం మాస్టర్ ట్రైనర్లకు యోగా శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్ (టిఓటిలు)గా వైద్యాధికారులు డాక్టర్ ఆర్ పోతన శాస్త్రి, డాక్టర్ శ్రీధర్ బాబులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నియమించారు.అలాగే మండల స్థాయిలో 56 మంది వ్యాయామ ఉపాధ్యా యులను మాస్టర్ ట్రైనర్లుగా కూడా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నియమించారు.యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని 4 వారాలుగా విభజించామని, ప్రతి వారం ఒక నిర్దిష్ట స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుంద న్నారు. విధులు కేటాయించబడిన అధికారులందరూ ఈ నెల 22 నుండి 27వ తేదీ వరకు యోగా శిక్షణకు హాజరు కావాలని, వైద్య ఆరోగ్య శాఖ షెడ్యూల్ ప్రకారం తెలియజేసిన యో గా ప్రోటోకాల్ ప్రకారం గ్రామ, వార్డ్ స్థాయి శిక్షకులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ శిక్షణ లకు హాజరు అయ్యేలా పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. అధికారు లందరూ వారి పరిధిలో కేటాయించిన అన్ని విధులకు హాజరు కావాలని, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను పాటించాలని, అన్ని కార్యక్రమాలు తగిన విధంగా నిర్వహించి యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.



## టీడీపీ వీరులపాడు అధ్యక్షులుగా శ్రీనివాస్ కుమార్

వీరులపాడు, మే 23,మేజర్ న్యూస్ : కంచికచర్ల టీడీపీ పార్టీ ఆఫీస్లో జరిగిన వీర్లపాడు మండల టీడీపీ అధ్యక్షులుఎన్నిక ఏకగ్రీవంగా కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ ని ఎన్నుకోవటం జరిగింది. వీరుల్లపాడు మండల, గ్రామ, కూటమి నాయుకులు శ్రీనుకి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ సచివాలయాలలో నీటి తీరువా చెల్లించండి



పమిడిముక్కల మే 23 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రైతులు తమ భూములకు సంబంధించిన నీటి తీరువా(భూమి శిస్తు)ను ఆయా గ్రామ సచివాలయాలలో చెల్లించాల్సిందిగా తహసీల్దార్ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గ్రామ సచివాలయాల్లో నీటి తీరువా చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు. రైతులు సకాలంలో భూమి శిస్తు చెల్లించడం ద్వారా పంటకాలువల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. రైతులు చెల్లించిన నీటి తీరువాను నీటిపారుదల శాఖకు బదిలీ చేయడం ద్వారా ఆ నిధులతో పంట కాలువలు, మురుగు కాలువలు మరమ్మతులు చేపడతారని ఆయన తెలిపారు. కావున రైతులు సకాలంలో పొలాలకు సంబంధించిన భూమి శిస్తును చెల్లించాలని నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## మాధవరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే



పామర్రు మే 23 మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామర్రులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొమ్మారెడ్డి మాధవరెడ్డి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు మాజీ శాసనసభ్యులు కుమార్ కైలే అనిల్ కుమార్ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కొమ్మారెడ్డి విద్యార్థిని ఎంపిక



బంటుమిల్లి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొమ్మారెడ్డి విద్యార్థిని సీటు సాధించింది. గత నెల25న నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో తమ పాఠశాల 4 వ తరగతి విద్యార్థిని యడవల్లి ఆశ్రిత స్టేట్ 4123 ర్యాంకు సాధించి నిమ్మకూరు, కృష్ణా జిల్లా, ముసునూరు, ఎన్.టి. ఆర్ జిల్లాల లో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అడ్మిషన్ పొందు టకు అర్హత సాధించింది. ఇంతటి అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యడవల్లి ఆశ్రితను ప్రోత్సహించిన తల్లిదండ్రులను,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య గ పాఠశాల హెచ్ఎం. ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.

## రైతులకు సబ్సిడీపై పశు దాణా పంపిణీ




తోట్లవల్లూరు మే 23 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 50శాతం రాయితీపై అందిస్తున్న పశువుల దాణా ను తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరవనేని శివరామ ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం రైతులకు అందించారు. ఓబీసీలకు పది టన్నులు, ఎస్సీలకు ఆరు టన్నులు వంతున పశు దాణా రైతులకు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా శివరాం ప్రసాద్ తెలిపారు. పెనమకూరులోని గ్రామీణ పశు వైద్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన పశువుల యజమానులకు ఈ దాణాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలశిల శ్రీనివాస్, ప్రసాద్, గ్రామస్తులు, పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేలా టీడీపీ నిర్మాణం







## తెలుగు వారి సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు.

## గ్రామ స్థాయి కమిటీల నిర్మాణమే తెలుగుదేశం పార్టీ బలం.

## విద్య, ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా కృష్ణా జిల్లాను మారుద్దాం.

## కృష్ణా జిల్లా మినీ మహానాడులో మంత్రి కొల్లు రవీంద్ర.

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అతి పెద్ద పండుగ మహానాడు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు, కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక సత్యా కన్వెన్షన్ లో నిర్వహించిన జిల్లా మినీ మహానాడు వేడుకలో పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీకి ఉన్న సంస్థాగత నిర్మాణం ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. అన్న నందమూరి తారక రామారావు నిర్ణయం మేరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకున్నాం మన్నారు. నాటి నిర్ణయం ఫలితంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా కార్యకర్తలు అండగా నిలిచారన్నారు. ఎంత మంది నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు పార్టీని వీడలేదన్నారు. తెలుగుదేశం అనేది నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ. నాడు అన్న ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో ముందుకు వెళ్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగువారిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలని శ్రమిస్తున్నారన్నారు. కార్యకర్తల నిబద్ధత కారణంగా మనం మళ్లీ అధికారంలోకి వచ్చాం అన్నారు. కుటుంబ సాదికార సారథుల నియామకం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు. తద్వారా రాబోయే కాలమంతా తెలుగుదేశం పార్టీదే. 2029 ఎన్నికల్లో మళ్లీ మనం గెలిచి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకునేలా చేసుకోవాల న్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీ భవ పథకాలను ప్రారంభించబోతు న్నాం. ఈ కార్యక్రమాల గురించి ప్రతి ఇంటికీ వివరిం చాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల్ని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. పెడన రోడ్డులో 2 ఎకరాల్లో జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే ఏడాది మహానాడును ఆ కొత్త పార్టీ కార్యాలయంలో నిర్మించుకుంటాం అన్నారు. ఏడు నియోజకవర్గాల నుండి కార్యకర్తలు, నాయకులు ముందుకు వస్తే నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకుందామన్నారు. కృష్ణా జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు అడుగులు వేయాలన్నారు. విజయవాడ మచిలీపట్నం రోడ్డు 6 లైన్లతో అభివృద్ధి చేయబోతున్నామన్నారు. అదే సమయంలో బందరు పోర్టు నుండి అమరావతికి ఇన్లాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి ఆస్కారం లభిస్తుందన్నారు. బందరుకు ప్రధాన తాగునీటి వనరైన బందరు కాలువలో మురుగు చేరుతున్న నేపథ్యంలో కృష్ణా నది నుండి బందరు వరకు పైపులైన్ల నిర్మాణానికి ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిపాదించారు. కష్టబడి పని చేసిన ప్రతి ఒక్కరికీ పదవులు లభిస్తాయి. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీలు, మున్సిపాలిటీలను నూటికి నూరు శాతం గెలిపించి తెలుగుదేశానికి కృష్ణా జిల్లా కంచు కోట అని మరోసారి నిరూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార రాజా, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, వర్ల రామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, టిడిపి నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) బూరగడ్డ కిషన్ తేజ్ తదితరులు పాల్గొని తెలుగుదేశం పార్టీ పటిష్టతపై, తీసుకోవలసిన చర్యలపై, చేసిన అభివృద్ధి, సంక్షేమం, చేపట్టబోయే ప్రణాళికలపై సమగ్రంగా తమ సందేశంలో వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశీయ జల మార్గాలు జల రవాణాకు అనుకూలం





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 23, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవరావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్ లు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జల రవాణా లాంటి మంచి ప్రాజెక్టు బాధ్యతలను నాకు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. నా శక్తి వంచన లేకుండా ఇందుకు పనిచేస్తానన్నారు. తక్కువ ఖర్చుతో దేశీయ జల మార్గం ద్వారా రవాణా, కార్గో చాలా సులభతరం అవతుందన్నారు. జల మార్గంతో రవాణా చేయడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో 960 కి.మీ ల పొడవు గల సముద్ర తీర ప్రాంతం ఉందని జల రవాణాకు ఇది ఎంతో అనుకూలమన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అనుసంధానంతో జల రవాణా కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. సాగరమాల ప్రాజెక్టుకు అనుసంధానం చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. పాశ్చాత్య దేశాలు జల రవాణాపై ప్రత్యేక ధృష్టి పెట్టాయన్నారు. జల రవాణాలో ఉన్న ఇబ్బందులను తొలగించి సంస్థను పురోభివృద్ధిలో పయనించేలా కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రోత్సాహంతో సంస్థను ముందుకు తీసుకెళ్లతామన్నారు. పోర్టు లు అనుసంధానం ద్వారా మరిన్ని ఉద్యోగాలు యువత కు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీని పై దృష్టి పెట్టటం సంతోషంగా ఉందన్నారు. జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి నావంతు సహకారం అందిస్తానన్నారు.. జల రవాణాలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని డాక్టర్. జెడ్. శివప్రసాద్ తెలియజేశారు..



# మండల టీడీపీ అధ్యక్షులుగా వీరస్వామిన్ ఎన్నిక



**నందిగామ, మే 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికలు నిర్వహించారు. నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా వీరంకి వీరస్వామి ను తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా తోట నాగమల్లేశ్వరరావు ను తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ మరలా మండల అధ్యక్షులుగా నియమించినందుకు విశ్వాసంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అహర్నిశలు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడతామని రేపు కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ మాజీ మంత్రివర్యులు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) కి, ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి శ్రీ రాం తాతయ్యకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు నూతనంగా ఎన్నిక కాబడిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులను శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు.

# నందిగామ పట్టణ టిడిపి అధ్యక్షులుగా ఏచూరి రామకృష్ణ ఎన్నిక





**నందిగామ, మే 23, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలతో కలసి నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికలను నిర్వహించారు. నందిగామ పట్టణ అధ్యక్షులుగా ఏచూరి రామకృష్ణను తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.పట్టణ ప్రధాన కార్యదర్శిగా కాసర్ల లక్ష్మీనారాయణ ను, ఉపాధ్య క్షులుగా కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు తెదేపా నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో పట్టణ కమిటీ నియమించినం దుకు విశ్వాసంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అహర్నిశలు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడతామని రేపు కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యద ర్శి యువ నాయకులు నారా లోకేష్ కు, మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘు రాం, ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) కి, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు కి,ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి శ్రీరాం తాతయ్యకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలి యజేశారు.పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు నూతనంగా ఎన్నిక కా బడి న పట్టణకమిటీకి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఉన్నతవిద్యలో నైపుణ్యాలు, కెరీర్ స్పష్టం చేసుకోండి

### అంగలూరు అంగన్వాడీలో కిశోర వేసవి వికాస శిబిరం

### సిడిపిఓ విజయ ఫ్లారెన్స్, సూపర్వైజర్ వాణిల శిక్షణ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వేసవి వికాసం శిక్షణ శిబిరం శుక్రవారం జరిగింది. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయ ఫ్లోరెన్స్ నేతృత్వంలో ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరీర్, మార్గదర్శకత్వంపై కిశోర బాలికలకు శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ విజయఫ్లారెన్స్, సూపర్వైజర్ వాణిలు శిక్షణ యిస్తూ ఉన్నత విద్య అభ్యసిస్తున్నప్పుడు నైపుణ్యం ఎలా పెంచుకోవాలో, ఏ కోర్సుల్లో చేరితే మంచి కెరీర్ మార్గదర్శనం లభిస్తుందో తెలుసుకోవాలన్నారు. అలాగే చదివే, అర్థం చేసుకునే, విశ్లేషించే, పరిష్కరించే నైపుణ్యం, ఇతరులతో కలసి పనిచేసే, మాట్లాడే, నాయకత్వ నైపుణ్యం, వృత్తికి సంబంధించిన నైపుణ్యం సంపాదించుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థికి నచ్చిన రంగం, నైపుణ్యాలు,, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కెరీర్ మార్గాలను ఎంచుకోవడం, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్,, ఇతర వృత్తి నైపుణ్య కోర్సులను పూర్తి చేసిన తర్వాత లభించే ఉద్యోగ మార్గాలు, ఉపాధ్యాయులు, మార్గదర్శకులు,, కెరీర్ కౌన్సిలర్లతో మాట్లాడటం ద్వారా మీ కెరీర్ లక్ష్యాలను స్పష్టం చేసుకోవడం, కంపెనీల వెబ్‌సైట్‌లు, జాబ్ పోర్టల్‌లు,, కెరీర్ ఫెయిర్లను సందర్శించడం ద్వారా కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చునో సవివరంగా తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు, మహిళా సురక్ష పాల్గొన్నారు.

# నూతన బోర్ ఏర్పాటుకు చైర్మన్ శంకుస్థాపన



**నందిగామ, మే 23, మేజర్ న్యూస్:** పట్టణం లోని ఎనిమిదవ వార్డు రైతుపేటలో వార్డు కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, కూటమి నేతలతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం వార్డులోని శివాలయం దగ్గర, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం దగ్గర నీటి ఎద్దడి సమస్యను నిరోధించడానికి నూతన బోర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కూటమిపాలనలో గడచిన పది మాసాల కాలంలోనే నందిగామ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలియజేస్తూ ఇప్పటికే పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి దాని తాలూకా అభివృద్ధి పనులను శరవేగంగా పరుగులు పెట్టించారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు లో ఉన్నా కూడా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఇది చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదని గత పాలకుల తప్పిదాల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా గడచిన ఐదేళ్లలో నందిగామ పట్టణ అభివృద్ధి అటకెక్కిందని, ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచనల మేరకు నందిగామ పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ ఎక్కడ అలసత్వం లేకుండా పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, వార్డు నాయకులు చావా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుమార్



**పెదపారుపూడి మే 23 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భూషణగుళ్ళ గ్రామం సిఎస్ఐ చర్చిలో జరిగిన జమ్మలమడుగు శ్యామ్ బాబు వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపమాంబ వనములో మామిడి మొక్కలు నాటిన ఈవో, చైర్మన్



**పెనుగంచిప్రోలు, మే 23, మేజర్ న్యూస్ :** శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పాపమాంబ వనం (మునేటి అవతల )నందు మామిడి మొక్కలు శుక్రవారం ఆలయ చైర్మన్,, ఆలయ కార్యనిర్వాహణాధికారి, పాలకమండలి సభ్యులు, కలిసి మామిడి మొక్కలునాటుట జరిగినది.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణదికారి బి హెచ్ వి ఎస్ ఎన్.కిషోర్ కుమార్, ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాస రావు, ధర్మకర్తల మండల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి మినీ మహానాడుకు అవనిగడ్డ కోడూరు నాగాయలంక మండలాల నుండి భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. శుక్రవారం మచిలీపట్నంలో జరుగుతున్న జిల్లా స్థాయి మినీ మహానాడుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అవనిగడ్డ ప్రధాన సెంటర్ కు చేరుకోగా దివంగత దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద నుండి మచిలీపట్నం సీనియర్ టిడిపి నాయకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మెండు లక్ష్మణరావు, సైకం జగదీష్, సిరివెళ్ల నాగరాజు, ముమ్మారెడ్డి రాజశేఖర్, తాడేపల్లి పాపారావు లతో కలిసి భారీ ర్యాలీగా కార్లలో తరలి వెళ్లారు.

## ముగిసిన హనుమాన్ చాలీసా పారాయణం.



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వరావు పాలెం కోదండ రామాలయంలో గత 108 రోజులుగా ఒకరోజు 108 సార్లు జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం శుక్రవారం అఖండ హారతి తో వైభవంగా ముగిసింది. ఫిబ్రవరి నెల 5వ తేదీన ప్రారంభించగా శుక్రవారంతో ముగిసింది. గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ ఆవదూతేంద్ర సరస్వతి స్వామీజీ వారి ఆశీస్సులతో ఆవదూతేంద్ర భక్తమండలి వారి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో 108 రోజులపాటు రోజుకి 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తూ గ్రామంలోని ఇరువురి దంపతులచే ప్రతిరోజు11 రకాల పిండి వంటలు, గారెల దండలతో స్వామివారిని విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముగింపు సందర్భంగా స్వామివారికి లక్షా ఎనిమిది7గారెలతో దండలు తయారు స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాల నిర్వహించి, కన్నుల పండుగగాఅఖండ హారతితో ముగించారు. ఈ సందర్భంగా 7000 మంది భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ వారు పర్యవేక్షించారు,

# డిసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో జరగాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో డీజిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వెహికల్ డిపో, రైల్వే స్టేషన్, జండా చెట్టు, నైజాం గేట్ గాంధీ హిల్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద గల ఔట్ఫాల్ డ్రైన్లను, ఎంజీ రోడ్, బి ఆర్ పి రోడ్, నెహ్రూ రోడ్‌లో బ్రిడ్జి ప్రాంతం, గణపతిరావు రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో రోడ్లపైన నీరు నిల్వ ఉండకుండా ఖచ్చితంగా ప్రతిరోజు డిసిల్టింగ్ పనులను చేస్తూ, నగరంలోని డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద ఎస్కలేటర్ ను పెట్టి ఫ్లోటింగ్ గార్బేజ్ ను త్వరితగతిన తీయించాలని, డ్రైన్ పైనున్న స్లాబ్ ని తీసేసి డీసిల్టింగ్ ప్రక్రియ సజావుగా చేసేందుకు గ్రిల్ పెట్టవలసిందిగా అధికారులను ఆదేశించారు.

నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజారోగ్యం అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్ ఓమేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రైడేతో మలేరియా డెంగ్యూ దూరం





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, భాను నగర్ వద్ద ఫ్రై డే- డ్రై డే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని సిబ్బంది అక్కడ ఉన్న ప్రజలకు తెలిపారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్, అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఏమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో గల మీటింగ్ హాల్‌లో వార్డ్ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు, వార్డ్ లో ఉన్న ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అక్కడున్న సచివాలయం సిబ్బందితో అవార్డులో గల సమస్యలన్నీ తెలుసుకొని తక్షణమే పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం తో గల సమస్యలను స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు తాము ఏ శాఖకు సంబంధించిన, వార్డులో గల ప్రతి శాఖకు సంబంధించిన సమస్యపై వారి చర్యలు తీసుకునేటట్టు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథరెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్స్ సంజయ్ రత్నకుమార్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

### యాదవ సామాజిక వర్గానికి

# కృష్ణాజిల్లా టీడీపీ పగ్గాలు..?

**అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న మచిలీపట్నంకు చెందిన పల్లపాటి సుబ్రహ్మణ్యం యాదవ్**

**పల్లపాటి సుబ్రహ్మణ్యం మచిలీపట్నంకు చెందిన ప్రముఖ బీసీ నాయకుడు**


**ఆది నుండి పార్టీలో విశేష సేవలు అందిస్తున్న పల్లపాటి**



**మంత్రి కొల్లు రవీంద్రకు అత్యంత సన్నిహితుల్లో ప్రముఖుడిగా ఉన్న పల్లపాటి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు 1985లో మచిలీపట్నం వచ్చినప్పుడు ఆయన చేసిన ప్రసంగానికి ఆకర్షితులైన పల్లపాటి సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో చేరారు. 1987లో 14వ వార్డు కార్యవర్గ సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1990లో స్వర్గీయ నడకుదిటి నరసింహారావు ప్రోత్సాహంతో పార్టీ వార్డు సెక్రటరీగా, 1993లో వార్డు అధ్యక్షునిగా, 1995లో మచిలీపట్నం తెలుగు యువత ఉపాధ్యక్షునిగా, ఏరియా ఇన్ ఛార్జ్ గా పార్టీకి సేవలు అందించారు. 1998లో స్వర్గీయ అంబటి బ్రాహ్మణయ్య ప్రోత్సాహంతో తెలుగు యువత జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 2000 సం.లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తన తల్లి నీలవేణి కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో టీడీపీ బీసీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, 2010-14 వరకు టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కౌన్సిలర్‌గా ఎన్నిక కావడమే కాకుండా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పని చేశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవికి తన పేరును పరిశీలించాలని పల్లపాటి సుబ్రహ్మణ్యం జిల్లా మంత్రి కొల్లు రవీంద్రకు తన అభ్యర్థనను తెలియజేసుకున్నారు.

# మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్ :** యాభై ఐదు రోజుల నుండి రెండు పూటలా పూటకు 20వేల లీటర్లు,రెండు పూటలా రోజుకు 40000 లీటర్ల మంచినీటి సరఫరా కార్యక్రమం కోడూరు మండలం చింతకోళ్ళ, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలలో మంచినీటిని సరఫరా చేస్తున్న మన శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్. తీర గ్రామాల దాహం తీర్చేందుకు నలభై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా శుక్రవారం కోడూరు మండలం చింతకోళ్ల, నాగ లంక మండలం సంగమేశ్వరం గ్రామాలకు తాగునీరు అందచేశారు..

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999